మాజీ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

జిట్టా నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాటామంతీ..

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డితో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు భేటీ అయ్యారు. శుక్రవారం బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ సమావేశానికి హాజరైన ఆయన అనంతరం పట్టణంలోని జిట్టా నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా జిట్టా హరీశ్‌రావుకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఉద్యమకాలం నాటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ మాట్లాడుకున్నారు. మాటామంతిలో ఎంపీ వద్దిరాజు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్‌కు ఆహ్వానం అందిస్తున్న శివాజీ యూత్ క్లబ్ సభ్యులు

శివాజీ విగ్రహం ఏర్పాటుకు విరాళం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 2 : శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ శుక్రవారం రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొరె మల్లేశ్, మజ్జిగ నరేశ్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు బెంచీల బహూకరణ

భూదాన్‌పోచంపల్లి : బెంచీలను బహూకరిస్తున్న భానుప్రకాశ్‌యాదవ్

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని కనుముక్కలకు చెందిన పాక భానుప్రకాష్‌యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలకు రూ.20వేల విలువ గల డెస్క్ బెంచీలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాక మల్లేశ్‌యాదవ్, పాక వెంకటేశ్, కోట అంజిరెడ్డి, పాక చంద్రయ్య, పాక అయిలయ్య, కోట రామచంద్రారెడ్డి, పాక నర్సింహ, పాక సాయి కిరణ్‌యాదవ్, పాక రమేశ్, పాక కృష్ణ, సాయి, రంజిత్‌గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

ఆలేరు : పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలకు సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు బొట్ల సంపత్, కోటగిరి అమర్నాథ్, ప్రధానోపాధ్యాయురాలు సరోజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని జలాల్పూర్‌లో గల స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద ఉపాధి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ సాయిలక్ష్మి శుక్రవారం ఓక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణలో బేసిక్ కంప్యూటర్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్(ఇంటర్మీడియట్ పాస్), కంప్యూటర్ హార్డ్‌వేర్(ఇంటర్), ఆటోమొబైల్, 2 వీలర్ సర్వీసింగ్, ఎలక్ట్రిషన్ డొమెస్టిక్, సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్ సర్వీస్ (పదోతరగతి,ఐటీఐ పాస్)కోర్సుల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, పాస్ ఫొటోలు , ఆధార్, రేషన్‌కార్డ్‌తో ఈనెల 7న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులు రూ.250 రిఫండబుల్ డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

విద్యార్థులకు రక్తహీనత నివారణ మాత్రలు వేస్తున్న మండల వైద్యాధికారి విజయ్

మోటకొండూర్, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఎనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి విజయ్ ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు రక్తహీనతపై అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు ప్రతి రోజు ఆకుకూరలను తినాలని సూచించారు. అనంతరం రక్తహీనత మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, సృజన, దేవావర, సుగుణ, ఆశ కార్యకర్త దేవరకొండ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

బీరప్ప గొర్రెల పెంపకందారుల సంఘం నూతన కమిటీ

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 2 : ఆలేరు మండలంలోని మందనపల్లిలో శుక్రవారం బీరప్ప గొర్రెల పెంపకం సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడకంచి శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా నోముల భిక్షపతి, కార్యదర్శిగా కడకంచి రాజు, డైరెక్టర్లుగా కృష్ణ, బీరయ్య, సాయిమల్లయ్య, సోమయ్య, నర్సమ్మ, యాదమ్మను ఎన్నుకున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రూ.30వేల విలువ గల బిస్కెట్స్, స్నాక్స్ శుక్రవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, కృష్ణకుమార్, వెంకటేశ్, విడం సాయి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

విజయోత్సవ సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?

వంద రోజుల్లో అమలు చేయాల్సిందే

లేదంటే ప్రజల తరపున పోరాటం

'మేడ్చల్' విజయోత్సవ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మేడ్చల్, ఫిబ్రవరి 2(నమస్తే తెలంగాణ): ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తాశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారంటీలను అమలు చేస్తామంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను పాతేస్తాం...గులాబీ జెండాను లేకుండా చేస్తామని ఉద్యమ సమయంలో అన్న తీస్‌మార్‌ఖాన్‌లను మాయం చేసి.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్ లెక్క అని అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో శుక్రవారం జరిగిన మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలకు 420 హామీలిచ్చి.. గద్దె నెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పనికి వచ్చే పనులు చేయకపోగా పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 50 నుంచి 60 రోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేత మూటగట్టుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం తొందరగా వచ్చిందన్నారు. డిసెంబర్ 9న రైతు రుణ మాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ ఆ హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, వందరోజుల్లో అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాడుతామన్నారు.

బీజేపీని ఆపే సత్తా కాంగ్రెస్‌కు లేదు

కేంద్రంలో బీజేపీ ఆపే సత్తా కాంగ్రెస్‌కు లేదని, బలమైన ప్రాంతీయ పార్టీల నాయకులు కేసీఆర్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్‌లకు ఉన్నదని కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరమున్నదన్నారు.

నేడు కూకట్‌పల్లిలో..

కేపీహెచ్‌బీ కాలనీ: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని శనివారం ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు సతీశ్ అరోరా తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

గులాబీ జెండా ఎగరాల్సిందే

కేంద్రం నుంచి రాష్ట్ర హక్కులను సాధించాలన్నా.. రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను నిలదీయాలన్నా.. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరాల్సిందేనన్నారు. మన హక్కులు, కృష్ణా జలాల కోసం కొట్లాడుతున్నది బీఆర్ఎస్ ఎంపీలేనని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర చోడో యాత్రగా మారిందని ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని పరిస్థితిలో ఉందన్నారు. 50 రోజుల్లోనే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగు వచ్చిందన్నారు. ఈ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● డీఈఓ నారాయణరెడ్డి

విద్యార్థినిని పాఠ్యాంశాల గురించి అడుగుతున్న డీఈఓ నారాయణరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 2 : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని హన్మాపురం జడ్పీహెచ్ఎస్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించేలా శ్రద్ధ తీసుకోవాలని సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

రేపు దివ్యాంగులకు ఉచిత స్క్రీనింగ్ శిబిరం

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 2: జీవితం మధ్యలో ప్రమాదవశాత్తు ఏదైనా అవయవం కోల్పోయి దివ్యాంగులుగా మారిన వారు ఇబ్బందులు పడవద్దనే సంకల్పంతో ఈనెల 4న కింగ్‌కోఠిలోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా స్క్రీనింగ్, డయాగ్నసిస్, ఆర్టిఫిషియల్ లింబ్, కాలిఫర్స్, కొలతల శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణ్ సేవా సంస్థాన్ కో ఆర్డినేటర్ అల్కా చౌదరి, ప్రతినిధులు జస్మిత్ పటేల్, భగవాన్ ప్రసాద్ గౌర్, రితేశ్ జగీర్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఆవిష్కరించారు. శిబిరం వచ్చేవారు ఆధార్ కార్డు, వైకల్య ధ్రువీకరణ పత్రం, వైకల్యాన్ని తెలిపే రెండు ఫొటోలు తప్పనిసరిగ్గా తీసుకుని రావాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు ప్రశాంత్ అగర్వాల్, నరేంద్రసింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన పార్టీ శ్రేణులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 2 : భువనగిరిలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనానికి మండలానికి చెందిన పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, నాయకులు ముత్యాల మైపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, చంద్రయాదవ్, నోముల మాధవరెడ్డి, గునిగంటి మల్లేశంగౌడ్, చేరాల నర్సింహ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) ప్రత్యేకాధికారులు వీరే...

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 2 : మండలంలోని 23 గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ జేశారు. ఆత్మకూరు(ఎం), మోదుగుకుంట, సింగారం గ్రామాలకు నిరంజన్‌వళి(ఎంపీడీఓ), పల్లెర్ల, లింగరాజ్‌పల్లి, తుక్కాపురానికి పద్మావతి(ఎంపీఓ), కప్రాయపల్లి, మోదుగుబావిగూడెం, టి.రేపాకకు షఫీయోద్దీన్(డిప్యూటీ తాసీల్దార్), రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి, సారగండ్లగూడేనికి నాగసాయి(ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ), పల్లెపహాడ్, పారుపల్లి, ఉప్పలపహాడ్‌కు వెంకటరమణ(ఐబీ ఏఈ), కోరటికల్, మొరిపిరాలకు గిరి(పశువైద్యాధికారి), కూరెళ్ల, పుల్లాయిగూడెం, రాఘవాపుర గ్రామాలకు సంతోశ్‌కుమార్(పశువైద్యాధికారి), రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం గ్రామాలకు సునిల్‌ప్రసాద్(ఐబీ డీఈ)ను నియమించారు.

వివేకానందుని ఆశయ సాధనకు పాటుపడాలి

కవాడిగూడ, ఫిబ్రవరి 2 : లోయర్ ట్యాంక్‌బండ్‌లోని దోమలగూడ రామకృష్ణ మఠంలో శుక్రవారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మఠంలోని శ్రీ రామకృష్ణుల విశ్వజనీన దేవాలయంలో సుప్రభాతం, మంగళహారతి, భజన కార్యక్రమాలు, దేవాలయ ప్రదక్షిణలు, విశేష పూజ, భజనలు, హోమం పూజల్లో మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వివేకానందుని జీవితంపై బోధమయానంద సందేశం ఇచ్చారు. వివేకానందుని ఆశయసాధనకు యువత పాటుపడాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు గురుకుల పాఠశాలలో అదనపు స్నానాల గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, ఫిబ్రవరి 2 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలో నాబార్డు నిధులు రూ.కోటితో నిర్మించనున్న అదనపు స్నానాల గదుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.15లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎంపీటీసీ గూడెపు భారతమ్మ, తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎస్.రూప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలేబోయిన లింగయ్యయాదవ్, నాయకులు పాండు, సందీప్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులకు సన్మానం

రాజాపేట : సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రాజాపేట, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలో శుక్రవారం పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మశ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ప్రత్యేకాధికారి దినకర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పోతిరెడ్డిపల్లి, కూరెళ్ల, పారుపల్లిలో పాలకవర్గం సభ్యులకు వీడ్కోల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గణగాని మాధవి, బాషబోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేశ్‌గౌడ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని ఎల్లగిరిలో శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పోతిరెడ్డిపల్లిలో..

చౌటుప్పల్ రూరల్ : ఎల్లగిరిలో..

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు రామకృష్ణబాబు, అనిల్‌కుమార్

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

● శాస్త్రవేత్త రామకృష్ణబాబు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 2 : వరిలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త రామకృష్ణబాబు అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండలం ఇంద్రియాలలో వ్యవసాయశాఖ, జీవ నియంత్రణ సమన్వయ కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డాట్ సెంటర్ శాస్త్రవేత్త అనిల్‌కుమార్, ఏడీఏ దేవ్‌సింగ్, ఏఓ అలీఖాన్ పాల్గొన్నారు.

తీరొక్క మొక్కలు చూపు తిప్పకోనివ్వవు..

ఇండోర్..క్రోటన్స్ మొదలు కొని.. బోన్సాయిల వరకు.. ఇలా విభిన్న రకాల మొక్కలు.. కుండీలు.. గార్డెనింగ్ వస్తువులతో పీపుల్స్ ప్లాజాలోని గ్రాండ్ నర్సరీ మేళా ఆకట్టుకుంటున్నది. పచ్చదనం పరుచుకొని.. అందమైన మొక్కలతో ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నది.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వలిగొండ, ఫిబ్రవరి 2 : మండలంలోని నాగారం పరిధిలోని మూసీ నది పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. గ్రామానికి చెందిన బొలుగుల నర్సింహ, బోనగిరి సంజీవపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 2 : మండలంలోని కోరటికల్‌లో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త చిన్నం బుచ్చయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ నాయకులు బుచ్చయ్య కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు నరుకుడు బిందెల సైదులు, చుంచు శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం యాదగిరి, మాజీ అధ్యక్షులు ఇస్తారి, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బసంతాపురం గ్రామానికి చెందిన వడ్లకొండ రాజుకు చెందిన పూరిగుడిసె షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమవ్వగా.. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం బీజేపీ నాయకులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో మెండు భగవాన్‌రెడ్డి, శివగౌడ్, మనికుమార్‌రెడ్డి, మనీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు మందుల పంపిణీ

చౌటుప్పల్, ఫిబ్రవరి 2 : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం, తాళ్లసింగారం ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశ్, బత్తుల రాజ్యలక్ష్మి, వైద్యుడు జయంత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

భారత్ బంద్ కరపత్రాల ఆవిష్కరణ

రాజాపేట, ఫిబ్రవరి 2 : మండలంలోని కుర్రారంలో ఈ నెల 16న నిర్వహించే భారత్ బంద్ కరపత్రాలను సీపీఐ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు పాల్గొన్నారు.